epaper.telanganachowrasta.com
www.telanganachowrasta.com

# తెలంగాణ చౌరస్తా

వాయిస్ ఆఫ్ డెమోక్రసీ

సంపుటి: 01
సంచిక:355

24 క్యారెట్లు 105,457.00 | కిలో వెండి 1,20,547.00 | chourastha Digitals | 28.07.2026 మంగళవారం, హైదరాబాద్

## నేడు, రేపు పలు జిల్లాలకు భారీ వర్షసూచన

- సోమవారం 311 ప్రాంతాల్లో వర్షపాతం
- వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి ఎస్. స్టెల్లా



6లో

## సర్‌పై మరింత అప్రమత్తం

- చిన్న నిర్లక్ష్యం కూడా ఉండకూడదు
- కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంపైనా దృష్టి
- రాష్ట్ర నేతలకు హైకమాండ్ దిశానిర్దేశం
- ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో కేసీ వేణుగోపాల్‌తో
- సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మీనాక్షినటరాజన్ భేటీ
- నాయకుల మధ్య పంచాయితీలపై అధిష్ఠానం ఆరా
- పార్టీ,ప్రభుత్వ పదవులపైన కూడా చర్చ
- పెద్దల దృష్టికి 21 ఏళ్లకే చట్టసభలకు యువత అంశం
- నేడు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఖర్గే, రాహుల్ గాంధీ
- ఇండియా కూటమి నేతలను కలువనున్న సీఎం రేవంత్



“ తెలంగాణలో పార్టీని సంస్థాగ తంగా మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే ‘సర్’ పైన అప్రమత్తంగా ఉండి సీరియస్‌గా తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలకు పార్టీ అధిష్ఠానం సూచించింది. వరుసగా ఢిల్లీ పర్యటనలకు వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. పార్టీ హైకమాండ్‌తో రాష్ట్ర రాజకీయాలు, సంస్థాగత వ్యవ హారాలపైనా దిశానిర్దేశం తీసుకున్నట్లు సమాచారం.

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో పార్టీని సంస్థాగ తంగా మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే ‘సర్’ పైన అప్రమత్తంగా ఉండి సీరియస్‌గా తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలకు పార్టీ అధిష్ఠానం సూచించింది. వరుసగా ఢిల్లీ పర్యటనలకు వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. పార్టీ హైకమాండ్‌తో రాష్ట్ర రాజకీయాలు, సంస్థాగత వ్యవ హారాలపైనా దిశానిర్దేశం తీసుకున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు జిల్లాల వారీగా నాయకుల మధ్య పంచాయితీలపై అధిష్ఠానం ఆరా తీసినట్లు తెలిసింది. యువ తకు 21 ఏళ్లకే ఎన్నికల్లో పోటీ చేసే విధంగా సవరణ

।మిగతా 2 లో।

# లోక్‌సభలో పరీక్షల బిల్లు

### వ్యవ్యవస్థీకత నేరాలకు పాల్పడే వారికి కనీసం 7 నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకూ జైలు



” పార్లమెంట్ వర్షా కాల సమావేశాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభ లో ‘ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెం ట్ బిల్లు 2026’ను ప్రవేశపెట్టింది. కేంద్ర శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి జితేంద్ర సింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీ నివారణ, నిర్వహణ లోపాలు, అక్రమాలకు పాల్పడే ముఠాలపై కఠిన చర్యలు తీసుకునేలా బిల్లు రూపొందించినట్లు కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది.

- దోషులకు రూ.10 కోట్ల వరకు జరిమానాలు
- సభలో విపక్షాల నిరసనలు
- విద్యార్థులపై లాఠీచార్జికి క్షమాపణల డిమాండ్
- హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని పట్టు
- పార్లమెంట్ వెలుపల ‘ఇండియా కూటమి’ నిరసనలు
- ఉభయ సభల్లోనూ గందరగోళం.. సభలు నేటికి వాయిదా

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

బిల్లు ద్వారా వ్యవ్యవస్థీకత నేరాలకు పాల్పడే వారికి కనీసం 7 నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష విధించవచ్చని, దోషులకు రూ.10 కోట్ల వరకు జరిమానాలు వి ధించే వెసులుబాటు వస్తుందని తెలిపింది. ఈ బిల్లుపై సమగ్రంగా చర్చించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా గంటల ప్రత్యేక సమయం కేటాయించారు. 20వ తేదీన ఢిల్లీలో ‘చలో పా ర్లమెంట్’లో పాల్గొన్న విద్యార్థులపై లాఠీచార్జి, పెల్లెట్ గన్స్ వాడకంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు వచ్చి క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టారు.విద్యార్థులపై దాడులు చేయడం దా రుణమని, బీహార్‌లో విద్యార్థులపై ఏకే 47 తో కాల్పుల అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని భీష్మించుకు కూర్చున్నారు. ‘అమిత్ షా డౌన్.. డౌన్’ అంటూ నినదించారు. అలాగే, కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన

।మిగతా 2 లో।

# హైడ్రా రంగనాథ్‌ను తొలగించండి

- సీఎస్‌కు రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశం
- ఒకే అధికారిపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఏంటి?
- రంగనాథ్ హైడ్రా కమిషనర్‌గా కొనసాగితే ‘రూల్ ఆఫ్ లా’ సూత్రానికే భంగం
- హైకోర్టుకు బేషరతుగా క్షమాపణ చెప్పిన రంగనాథ్
- కోర్టులపై నాకు సంపూర్ణ విశ్వాసం, అత్యున్నత గౌరవం

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో;**

హైడ్రా కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణలో భాగంగా సోమవారం హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది.రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తక్షణమే తప్పించాలని, ఆయన స్థానంలో ఐజీ స్థాయి

।మిగతా 2 లో।







# శాంతియుత నిరసన రాజ్యాంగపరమైన హక్కు


- ఆందోళన చేస్తున్నారని లాఠీచార్జి తగదు
- ఢిల్లీ పోలీసులకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మందలింపు
- విద్యార్థులపై లాఠీచార్జిని తప్పుబడుతూ దాఖలైన
- పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ
- విధుల్లో పోలీసులు క్షతగాత్రులవడంపై ఆందోళన

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బలప్రయోగాన్ని సమర్థించలేం. నిరసన తెలిపే హక్కు పౌరులకు భారత రాజ్యాం గం ప్రసాదించిన ప్రాథమిక హక్కు. రాజ్యాంగం కల్పించిన హక్కును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే. కేవలం నిరసన తెలుపుతున్నారన్న కారణంతో లాఠీచార్జి తగదు. మితిమీరిన బలప్రయోగానికి వీల్లేదు’ అంటూ ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు తీవ్రస్వరంతో మందలించింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈనెల 20న విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు చేపట్టిన ‘చలో పార్లమెంట్’ నిరసన కార్యక్రమంలో జరిగిన లాఠీచార్జి, పెల్లెట్ గన్స్, బాష్పవాయు గోళాల ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పింది.

2లో

## కేంద్రానిది విశ్వాస ఘాతుకం


- ఇచ్చిన హామీని నిలబెట్టుకోవట్లేదు
- కేసులు ఉపసంహరించుకోవాలి
- కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధి సారవ్‌దాస్ కీలక ప్రకటన
- నిరసనకారులపై కేసులు ఉపసంహరించుకుంటామని చెప్పి వివిధ రాష్ట్రాల్లో నిరసనకారులపై కేసులు పెడుతున్నారని అసహనం
- నేడు దేశవ్యాప్తంగా అన్ని కేసులు ఉపసంహరించుకోవాలి
- కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకోవాలి




**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

నీట్ వ్యవహారంలో ఆందోళనలు చేసిన విద్యార్థులపై నమోదు చేసిన కేసులన్నింటినీ మంగళవారంలోగా ఉపసంహరించుకోవాలని కాక్రోచ్ జనతా పార్టీ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. ఈ విషయంలో లిఖితపూరిత హామీని మంగళవారంలోగా అందించకపోతే తర్వాతి కార్యాచరణను ప్రకటిస్తామని సీజేపీ హెచ్చరించింది. ప్రభుత్వం హామీ ఇవ్వడం వల్లే నిరసన

।మిగతా 2 లో।






## రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి

- అయోధ్య రామాలయ విరాళాల చోరీపై సుప్రీం
- సిట్‌లో ఐదో సభ్యుడిగా ఫోరెన్సిక్ ఆడిటర్‌ను కూడా చేర్చాలని ఆదేశం
- విరాళాల నిధుల మళ్లింపు,
- రికార్డుల తనిఖీకి ఫోరెన్సిక్ నిపుణుడి అవసరం
- దర్యాప్తును వేగవంతం చేయండి సిట్ కు సుప్రీం ఆదేశం
- సిట్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం

2లో

# లోక్‌సభలో పరీక్షల బిల్లు



**తరువాయి భాగం**

బిల్లును సైతం వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీజేపీ ఎంపీ లు అందుకు అభ్యంతరాలు తెలిపారు.ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు స్పీక ర్ 3 గంటల పాటు విరామం ప్రకటించారు. మధ్యాహ్నం ౨ గంటల వరకు సభను వాయిదా వేశారు. తర్వాత సభ ప్రారంభమైన తర్వాత, గందరగోళం ఏర్పడిండటంతో స్పీకర్ మళ్లీ సభను సాయంత్రం 5 గంటలకు వాయిదా వేయగా, తర్వాత కూడా సభ వాయిదా పడింది. రోజంతా ఇదే పరిస్థితి నెలకొనడంతో చివరకు స్పీకర్ సభను మంగళవారా నికి వాయిదా వేశారు.

**విపక్షాల ప్రశ్నలు.. నిలదీతలు**

మధ్యాహ్నం 3 గంటల తర్వాత సభ ప్రారంభమైంది. తర్వాత విపక్షాల నుంచి కాంగ్రె స్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు బిల్లుపై అభ్యంతరాలు తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లు తీవ్రమైన గాయానికి 'బ్యాండ్ ఎయిడ్' వేసే ప్రయత్నంలా ఉం దని ఎద్దేవా చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వి షయంలో సంస్కరణలు తీసుకురావడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శించా రు.సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్ మాట్లాడుతూ.. పేపర్ లీక్ అయిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, అసలు పేపర్ లీక్‌కు ఆస్కారం లేని విధానం అమలు కావాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ వ్యవ హారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. విద్యార్థుల ప్రయోజనాల కంటే విపక్షాలకు రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమయ్యాయని నిప్పులు చెరిగారు.

**రాజ్యసభలోనూ నిరసనలు**

రాజ్యసభలోనూ బిల్లుపై చర్చ జరగకుండానే రోజంతా వాయిదా పడింది. మధ్యా హ్నం 3 గంటలకు సభ పునఃప్రారంభం కాగానే డిప్యూటీ చైర్మన్ హరివంశ్ 'ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్ (అమెండ్‌మెంట్) బిల్లు, 2026' ను పరిశీలనలోకి తీసుకునేందుకు యత్నించారు. ఆ సమయంలో విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి కేంద్రానికి నినాదాలు చేశారు.రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. విపక్షాలు చర్చకు సిద్ధం గా ఉన్నప్పటికీ, ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన పోలీసుల బలప్రయోగంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎం దుకు సభకు వచ్చి ప్రకటన చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సభ్యులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. రాజ్యసభను తొలుత సాయంత్రం 5:15 గంటల వ రకు, ఆ తర్వాత మంగళవారానికి డిప్యూటీ చైర్మన్ వాయిదా వేశారు.

**పార్లమెంట్ వెలుపల ఆందోళన**

సమావేశాలు ప్రారంభానికి ముందు ఉదయం ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్ వెలుపల నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. ఈనెల 20న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీచార్జిని ఖండిస్తూ నినాదాలు చేశారు.



# కేంద్రానిది విశ్వాస ఘాతుకం

**తరువాయి భాగం**

ను విరమించామని, ఇప్పుడు విశ్వాస ఘాతుకానికి పాల్పడవద్దని సీజేపీ ప్రతినిధి సౌరవ్‌దాస్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ముఖ్యంగా అసోం, బంగాల్, బిహార్‌లోని విద్యార్థులపై చర్యలు తీసుకుంటున్నట్లు తమకు సమాచారం అందుతోందని, నిరసనల కంటే చర్చలకే ప్రాధాన్యం ఇచ్చే యువత విశ్వాసాన్ని ఇది దెబ్బతీస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్బంధంలో ఉన్న ఆందోళనకారులను విడిపించేందుకు ఇప్పటికే న్యాయవాదులతో తమ బృందం సమన్వయం చేసుకుంటోందని వివరించారు. పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వంతోపాటు అన్ని ఎన్డీఏ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు సద్భావనతో వ్యవహరిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

ఈ అంశంపై లిఖితపూర్వక హామీ ఇస్తామని కేంద్రం అంగీకరించిందన్న CJP, ఆ హామీని నెరవేర్చాలని కోరింది. "ప్రభుత్వం తన మాటకు కట్టుబడి ఉంటుందన్న హామీ ఆధారంగానే దేశవ్యాప్త నిరసనను నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నాం. ఆ హామీ నుంచి ఏమాత్రం పక్కకు తప్పుకున్నా అది 'కాక్రోచ్ జనతా పార్టీ' పట్ల నమ్మకద్రోహం చేసినట్లు అవుతుంది. నిరసనలకు బదులుగా చర్చలను ఎంచుకున్న లక్షలాది మంది యువ భారతీయుల ప్రజావిశ్వాసాన్ని కూడా ఉల్లంఘించినట్లే అవుతుంది. కేంద్రం హామీని ఏమాత్రం ఉల్లంఘించినా అది యువతకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. యువ నిరసనకారులతో మేము చెప్పేది ఒక్కటే ధైర్యంగా ఉండండి. మేము మీకు అండగా ఉన్నాం. CJP పరిస్థితిని నిశితంగా గమనిస్తూనే ఉంటుంది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కేంద్రం సహా అన్ని బీజేపీ, ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాయని ఆశిస్తున్నాం. నిర్బంధించిన లేదా అరెస్టు చేసిన వారందరినీ వెంటనే మంగళవారం లోపు విడుదల చేయాలి. ఇంకా అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో మేము తదుపరి అవసరమైన చర్యలు తీసుకుంటాం." అని సీజేపీ హెచ్చరించింది.







# విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణం

- ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్
- తెలంగాణ బోనాల సంబరాలు–2026లో
- ప్రతిభ చాటిన ఎన్టిపిసి టౌన్షిప్‌లోని శ్రీ చైతన్య హై స్కూల్
- విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం

**తెలంగాణ చౌరస్తా, హైదరాబాద్;**

హైదరాబాద్ రవీంద్రభారతిలో జూలై నెలలో నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "తెలంగాణ బోనాల సంబరాలు-2026" కార్యక్రమంలో స్థానిక ఎన్టిపిసి టౌన్షిప్‌లోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శనలో విశేష ప్రతిభ కనబరిచి మెమెంటోలు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా నేడు పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ చేతుల మీదుగా తెలంగాణ బోనాల సంబరాలు-2026లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇంత మంచి ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన డాన్స్ మాస్టర్ కొలిపాక దేవేందర్ గారిని, అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని మరింత గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ దేవేందర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, డీన్ రమేష్, ప్రైమరీ ఇన్‌చార్జి శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్‌పై మరింత అప్రమత్తం

**తరువాయి భాగం**

చేయాల్సి ఉందని, అందుకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపే అంశాన్ని పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జ్ కేసీ వేణుగోపాల్ దృష్టికి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇదే అంశాన్ని ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు సమాచారం. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఇందిరాభవన్‌లో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి ఆర్గనైజేషన్ కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచా ర్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్‌సావంత్, వంశీచందర్‌రెడ్డి తదితరు లు పాల్గొన్నారు. దాదాపు 2 గంటల పాటు జరిగిన సమావేశంలో తెలంగాణలో పార్టీ సంస్థాగత కార్యక్రమాలు, సర్‌పై క్షేత్రస్థాయిలో



నాయకుల పనితీరు, తెలంగాణ కాంగ్రెస్‌లో నాయకుల మధ్య నెలకొన్న సమస్యలతో పాటు పార్టీ, ప్రభుత్వ పదవులపైన కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది.యువతను కాంగ్రె స్ పార్టీ ఆకర్షించే విధంగా కార్యక్రమాలు ఉండాలని చర్చించినట్లుగా తెలిసింది. అందుకు ఇండియా కూటమి నేతలను కూడా ఒప్పించే విధం గా చూడాలనే అభిప్రాయానికి వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఇండియా కూటమి నేతలను కలిసి.. 21 ఏళ్లకే యువత పోటీ చేసే అంశంపై వివరించనున్నారు. అదేవిధంగా అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను కూడా కలిసి రాష్ట్రాభివృద్ధికి సమస్యలు, నిధుల అశంపైనా పూర్తిగా ప్రస్తావించనున్నారు.

**రేపు మీనాక్షినటరాజన్‌తో సమావేశం**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలపై కేసీ వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ నిర్మా ణం కోసం పోలింగ్ బూత్‌స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జరిగిన సంస్థాగత కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్‌లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించినట్లుగా పార్టీ నేతలు తెలిపారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణలో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాల పనితీరుపైనా కేసీ వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు.

సర్ పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, చిన్న నిర్లక్ష్యం కూడా ఉండకూడదని పార్టీ నేతలకు కేసీ వేణుగోపాల్ సూచించారు. ఇదే అంశంపై బుధవారం ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన టీపీసీసీ కో ఆర్డినేషన్ కమిటీతో సమావేశం జరగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలోనూ పార్టీ సంస్థాగ త కార్యక్రమాలు, సర్‌పైన చర్చించనున్నారు.

# శాంతియుత నిరసన రాజ్యాంగపరమైన హక్కు

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బలప్రయోగాన్ని సమర్థించలేం. నిరసన తెలిపే హక్కు పౌరులకు భారత రాజ్యాం గం ప్రసాదించిన ప్రాథమిక హక్కు. రాజ్యాంగం కల్పించిన హక్కును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే. కేవలం నిరసన తెలుపుతున్నారన్న కారణంతో లాఠీచార్జి తగదు. మితిమీరిన బలప్రయోగానికి వీల్లేదు' అంటూ ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు తీవ్రస్వరంతో మందలించింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈనెల 20న విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు చేపట్టిన 'చలో పార్లమెంట్' నిరసన కార్యక్రమంలో జరిగిన లాఠీచార్జి, పెల్లెట్ గన్స్, బాష్పవాయు గోళాల ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్య త వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న ఆందోళనకారులపై జరిగిన బలప్రయోగంపై స్వతంత్ర విచారణ చేపట్టాలని కోరుతూ పలువురు అత్యున్నతన్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

పిటిషన్లపై సోమవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు అడ్వొకేట్లు తమ వాదనలు వినిపిస్తూ.. నిరసన సమయంలో సాదాసీదా దుస్తులు (సివిల్ డ్రెస్) ధరించిన పోలీసులు, భద్రతా బలగాల మోహరింపును నిషేధించాలని కోరారు. పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వ వ్యవస్థలు పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానం నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. గతంలో డీకే బసు వర్సెస్ పశ్చిమ బంగాల్ ప్రభుత్వ కేసులో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం.. అధికారిక గుర్తింపు కార్డులు లేకుండా పోలీసులు సాధారణ దుస్తుల్లో విధులు నిర్వర్తించడం చట్టవిరుద్ధమని గుర్తుచేశారు. విద్యార్థులపై బలప్రయోగంపై విచారణకు ఒక విశ్రాంత సుప్రీం కోర్టు న్యాయమూర్తి నేతత్వంలో ప్రత్యేక విచారణ బృందం (సిట్) లేదా జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.మహిళా ఆందోళనకారులపై భౌతికదాడులకు పాల్పడిన పోలీసు అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని సస్పెండ్ చేయాలని విన్నవించారు. సీసీ



టీవీ ఫుటేజీ, వీడియో రికార్డింగ్స్ వంటి ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను భద్రపరిచేలా చూడాలని కోరారు. క్షతగాత్రులైన నిరసనకారులకు కేంద్రం నష్టపరిహారం చెల్లించేలా ఆదేశాలివ్వాలని అభ్యర్థించారు.

**నీలేకని కమిటీ నివేదిక తర్వాత స్పందిస్తాం: సీజేఐ**

పిటిషనర్ల తరఫు వాదనలు విన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. 'దేశంలో ఎవరైనా ఎక్కడైనా శాంతియుతంగా నిరసన తెలుపవచ్చు. నిరసన తెలపడం రాజ్యాంగపరమైన హక్కు. ఒకవేళ ఎవరైనా అసాంఘిక శక్తులు చట్టాన్ని ఉల్లంఘిస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, కేవలం నిరసన చేస్తున్నారన్న కారణంతో ఆందోళకారులపై బలప్రయోగం తగదు' అని ఢిల్లీ పోలీసులను మందలించారు.

అలాగే, దేశంలో నిరసన కార్యక్రమాలను నియంత్రించేందుకు పోలీసు, భద్రతా బలగాలు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, ప్రోటోకాల్ అమలు అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. నిరసన సమయంలో విధులు నిర్వర్తిసూ గాయపడిన పోలీసు సిబ్బంది భద్రతపైనా ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనల సమయంలో గాయపడిన పోలీసు సిబ్బంది కుటుంబాల ప్రతినిధులు సైతం ఈ విచారణలో భాగస్వాములయ్యేందుకు అనుమతించారు.

అలాగే, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించే పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీని నివారణ, ఆన్‌లైన్ పరీక్ష విధానం అమలుపై కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్ అంశాన్ని ప్రస్తావించింది. నందన్ నీలేకని నేతృత్వంలోని కమిటీ ఆన్‌లైన్ పరీక్షా విధానంపై ఎలాంటి సూచనలు చేస్తుందో వేచి చూద్దామని తెలిపారు. కమిటీ నివేదికను బట్టి, తాము స్పందిస్తామని స్పష్టం చేశారు.

# హైడ్రా రంగనాథ్‌ను తొలగించండి

**తరువాయి భాగం**

అర్హత కలిగిన అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజుకు ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. ఒకే అధికారిపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉండటం అత్యంత ఆందోళనకరమని కోర్టు వ్యాఖ్యానించింది.

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్లు 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వివాదంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు జోక్యం చేసుకున్నారని ఆరోపిస్తూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఫెన్సింగ్ తొలగించారని, మధ్యంతర ఉత్తర్వులను ఉల్లంఘించారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై ఇప్ప టికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని ధర్మాసనం ప్రస్తావించింది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎందుకు వచ్చాయని ప్రభుత్వ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది.

కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్య వహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని నిలదీసింది. సెక్రటరీ హోదాలో ఉన్న ఉన్నతాధికారి కోర్టు ఆదేశాలను పదేపదే ధిక్కరించడం న్యాయపాలన స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. ప్రతి పౌరుడికి కోర్టు ను ఆశ్రయించే రాజ్యాంగ హక్కు ఉందని, ఆ హక్కును అధికారులు గౌరవించాలని ధర్మాసనం పేర్కొంది.

విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అఫిడవిట్ సమర్పిస్తూ కోర్టుకు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. దేశ న్యాయవ్యవస్థపై, కోర్టులపై తనకు సం పూర్ణ విశ్వాసం, అత్యున్నత గౌరవం ఉన్నాయని పేర్కొన్నారు.

లోతుకుంట సర్వే నంబ ర్లు 1, 2లోని 40 ఎకరాల భూమిలోకి హై డ్రా సిబ్బంది ప్రవేశించలేదని, అక్కడ ఎ లాంటి కూల్చివేతలు లేదా ఇతర చర్యలు చేపట్టలేదని అఫిడవిట్‌లో వివరించారు. ఈ వ్యవహారంలో పిటిషనర్ వాస్తవాలను వక్రీకరించి కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయ త్నం చేశారని కూడా ఆరోపించారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలపై బేషరతుగా క్షమాపణలు కోరుతూ,



న్యాయస్థానాల పట్ల తమకు ఉన్న గౌరవాన్ని పునరుద్ఘాటించారు.అయితే రంగనాథ్ సమర్పించిన అఫిడవిట్ తో హైకోర్టు సంతృప్తి చెందలేదు. ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదై ఉండ టం సాధారణ విషయం కాదని, ఇది అధికారుల పని తీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనె త్తుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. బలగం, భారీ యంత్రాలు ఉన్నాయని ఇష్టారీతిన వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించింది. ఒకే అధికారి చర్యల కారణంగా కోర్టు ధిక్కర ణ కేసులు వరుసగా నమోదవుతుండటం న్యాయపాలనకు మంచిది కాదని పేర్కొంది.

ఇలాంటి పరిస్థితుల్లో అదే అధికారిని అదే పదవిలో కొనసాగించడం సమంజసం కాద ని స్పష్టం చేసింది. లోతుకుంట భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు స్టేటస్ కో అమ ల్లో ఉన్నప్పటికీ మళ్లీ అదే భూమికి సంబంధించి చర్యలు చేపట్టడం ఎలా జరిగిందని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. నిబంధనలను, కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టి వ్యవహరిస్తే ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వా సం దెబ్బతింటుందని పేర్కొంది.

రంగనాథ్ హైడ్రా కమిషనర్‌గా కొనసాగితే 'రూల్ ఆఫ్ లా' సూత్రానికే భంగం కలిగే ప్రమాదం ఉందని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఏవీ రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తక్షణమే తప్పించాలని, ఆయన స్థానంలో ఐజీ స్థాయి అర్హత కలిగిన అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధా న కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిం ది. ఈ ఉత్తర్వులు హైడ్రా వ్యవస్థ పనితీరుతో పాటు కోర్టు ఆదేశాల అమలుపై ప్రభుత్వ వైఖరిపై చర్చకు దారితీసే అవకాశముంది

# రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ ఆరోపణలపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఐజీ ఎస్.కిరణ్ నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం విరాళాల దుర్వినియోగంపై దర్యాప్తు చేస్తోందని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సిట్‌లో ఐదో సభ్యుడిగా ఫోరెన్సిక్ ఆడిటర్‌ను కూడా చేర్చాలని ఆదేశించారు. విరాళాల నిధుల మళ్లింపు, రికార్డుల తనిఖీకి ఫోరెన్సిక్ నిపుణుడి అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సిట్‌ను ఆదేశించిన ధర్మాసనం, రెండు వారాల్లో దర్యాప్తు పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అయితే విరాళాల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలన్న పిటిషనర్ విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. సిట్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు



వాయిదా వేసింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు కీలక విషయాలు వెల్లడించారు. "మేము ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఎస్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశాం. ఇందులో ఒక డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డీఐజీ),ఒక సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్పీ), ఒక అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) ఉన్నారు. ఈ బృందంలో ఫోరెన్సిక్ ఆడిటర్ను కూడా భాగం చేస్తాం. జులై 25న ఏర్పాటైన ఈ సిట్ ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది " అని చెప్పారు.

ఇక పిటిషనర్లలో ఒకరి తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ దేవదత్ కామత్ తన వాదనలు వినిపిస్తూ, "ప్రజలు రూ.500, రూ.1000 నోట్లను విరాళాలుగా ఇచ్చారు. కానీ ఆ డబ్బు ట్రస్టుకు చేరలేదు. ట్రస్టుకు లభించిన మొత్తాన్ని వెబ్సైట్లో ఉంచితే, తమ డబ్బు ఎక్కడకు చేరిందో ప్రజలు తెలుసుకుంటారు. ఇదేమీ లిటిగేషన్ వ్యాజ్యం కాదు" అని అన్నారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం సిట్కు అన్ని వివరాలు పరిశీలించే అవకాశ ం ఉంటుందని, పైగా ప్రస్తుతానికి ఈ కేసును క్లోజ్ చేయడం లేదని పేర్కొంది. "ప్రస్తుతానికి మీరంతా సమస్యలను నోట్ చేసుకోండి. ఇప్పుడు మా పూర్తి దృష్టి దర్యాప్తుపైనే ఉంది. మనకు వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు అవసరం. మాకు నివేదిక సమర్పించమని వారిని అడుగుతున్నాం. మిగిలిన విషయాలను మేము తర్వాతి దశలో నిర్ణయిస్తాం" అని బెంచ్ స్పష్టం చేసింది.ఇంతకు ముందు అయోధ్య రామమందిర విరాళాల కేసుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును రాజకీయం చేయవద్దని, కోర్టులు రాజకీయాలకు వేదిక కాదని స్పష్టం చేసింది. ఇది ఒక సాధారణ నేరమని, తాము సరైన మార్గంలో దర్యాప్తు జరిగేలా చూస్తామని తెలిపింది. కాగా, ఈ కేసు దర్యాప్తునకు యూపీ గవర్నమెంట్ ఓ సిట్ను ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆ రాష్ట్ర పోలీసులు దానిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. దీనితో సుప్రీంకోర్టు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేసింది.సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేసింది. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర విరాళాల అక్రమాలపై విచారణ సిట్ చేయవచ్చా? అని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అంతకుముందు సొలిసిటర్ జనరల్ మెహతా మాట్లాడుతూ, కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేటస్ రిపోర్టు దాఖలు చేసిందని తెలిపారు. "దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటి వరకు 8 మందిని అరెస్టు చేశారు. నేను అంత కంటే ఎక్కువ వివరాలు వెల్లడించలేను" అని అన్నారు. దీనితోకేసును సిట్ దర్యాప్తు చేస్తోందా? అని కోర్టు ప్రశ్నించగా, "నిజానిజాలను తెలుసుకోవడానికి మాత్రమే సిట్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు దీనిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో ఒక నేరం జరిగిందని మాత్రమే సిట్ కనిపెట్టింది" అని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.



# ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి తెలంగాణ చౌరస్తా:**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 18లో ఉన్న ప్రభుత్వ భూమిని సందర్శించిన ఆయన, పేద ప్రజల విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్కడ తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో ప్రభుత్వ పాఠశాలతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రణాళిక రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో నాలుగు ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని నిర్ణయించామని, ఇందుకోసం సిఎంసి ఆధ్వర్యంలో రూ.50 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన అనంతరం కోట్ల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ పనులు చేపట్టి భూమిని రక్షించే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ స్థలంలో వీలైనంత త్వరగా పాఠశాల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి ప్రజలకు అందుబాటులో విద్యా సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పాఠశాల భవనాలను నిర్మించి ప్రజలకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై జరుగుతున్న కబ్జాల విషయమై హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే సమయంలో చెరువుల పరిరక్షణ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న హైడ్రా కమిషనర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, అయితే ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, జిలాని, నూర్ ఖాన్, మోయిజ్, రియాజ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు జేబుపై 'కాంబో' దెబ్బ..!

- బిల్లులో ఒకటి.. వసూళ్లలో మరొకటా..?
- బిల్లు ప్రభుత్వ రేటుకే.. వసూళ్లు మాత్రం 'స్పెషల్'గా..?
- కాంబినేషన్ వద్దంటే కట్టపై ₹100 అదనమా..?
- రైతు జేబే టార్గెట్ అయ్యిందా..?
- ఆకస్మిక తనిఖీలు చేసి వాస్తవాలు వెలికితీయాలని డిమాండ్..
- అదనపు వసూళ్లపై రైతుల ఆగ్రహం...

**తెలంగాణ చౌరస్తా, వైరా:**




ఏన్కూరు మండలంలోని కొన్ని ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో కాంబినేషన్ విక్రయాల పేరుతో రైతులపై అదనపు భారం మోపుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎరువుల కట్ట కొనుగోలు చేయాలంటే అవసరం లేని పురుగుల మందులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కాంబినేషన్ కొనుగోలుకు నిరాకరిస్తే ఒక్కో ఎరువు కట్టపై ₹100 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. బిల్లులో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ (MRP) ధరనే నమోదు చేసి, నగదు చెల్లించే సమయంలో అదనపు మొత్తాన్ని తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు సమర్థవంతంగా స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. తనిఖీలు కేవలం పేరుకే జరుగుతున్నాయని, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించడం లేదని విమర్శిస్తున్నారు. ఈ ఆరోపణలపై జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, బిల్లుల్లో నమోదైన ధరలు, రైతుల నుంచి వాస్తవంగా వసూలు చేసిన మొత్తంపై ఆరా తీసి, అక్రమాలు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# అబ్దుల్ కలాం యువతకు స్ఫూర్తిదాయకం

- ఎర్రబెల్లి సతీష్ రావు, అనిల్ రెడ్డి

**కూకట్ పల్లి తెలంగాణ చౌరస్తా:**

మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని గుడ్‌విల్ హోటల్ చౌరస్తా వద్ద ఉన్న విగ్రహానికి శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్‌రావు, దోసల అనిల్ రెడ్డి తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశాభివృద్ధి పట్ల చేసిన విశిష్ట సేవలను, యువతకు అందించిన స్ఫూర్తిదాయక సందేశాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జగదీష్, రాములు గౌడ్, సాయి గౌడ్, రాజు, వీరేష్, రమేష్, జీవన్ రెడ్డి, ఖరీం, అక్బర్, వెంకటేష్ సాగర్, మూర్తి సాగర్, మినాజ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిని మరింత బలోపేతం చేయాలి

- ప్రతి కార్యకర్త తమ వంతు కృషి చేయాలి
- బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి తెలంగాణ చౌరస్తా:**

భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజ్గిరి (అర్బన్) జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా నూతన పదాధికారుల కు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా జిల్లా ఓబీసీ మోర్చా కమిటీలో పదాధికారులుగా నియమితులైన అత్కరి మల్లేష్, సతీష్ గౌడ్, పండుగ రేణుక, తేజస్విని, శ్రవణ్ కుమార్ ,దిలీప్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని, వారి అంకితభావం, సేవాభావంకు తగిన సమయంలో తగిన గుర్తింపు, బాధ్యతలు అందజేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఓబీసీల సంక్షేమం, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వాటి ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రయోజనం పొందేలా కృషి చేయాలని ఓబీసీ మోర్చా నూతన కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్ నాయకత్వంలో బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఎల్‌వోలకు భట్టి ప్రశంసలు

- నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని వ్యాఖ్య
- ఎర్రుపాలెంలో 54 పోలింగ్ బూత్ ఏజెంట్ల సేవలను అభినందించిన ఉప ముఖ్యమంత్రి

**తెలంగాణ చౌరస్తా, మధిర:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఎస్ఆర్ఐ కార్యక్రమంలో నెల రోజుల పాటు నిబద్ధతతో పనిచేసిన బీఎల్‌వోలు, బూత్ ఏజెంట్లను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. పార్టీ పిలుపు మేరకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీఎల్ఏలు బొగ్గుల వెంకటరెడ్డి, బూస్పల్లి వెంకటరెడ్డి, ఆరుగురు బీఎల్ఏ సూపర్వైజర్లు, 54 పోలింగ్ బూత్ ఏజెంట్లను ఆత్మీయంగా పలకరించి వారి సేవలను ప్రశంసించారు. ఎర్రుపాలెం మండల బీఎల్ఏ సూపర్వైజర్ కర్నాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# సిఐ విజయకుమార్‌కు శుభాకాంక్షల వెల్లువ

**కూకట్ పల్లి తెలంగాణ చౌరస్తా:**



కెపిహెచ్బి కాలనీ నూతన సిఐగా నియమితులైన విజయ్ కుమార్ ని పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి సోమవారం సిఐ విజయ్ కుమార్ ను కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

- దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి తెలంగాణ చౌరస్తా:**

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ షంషీగూడ లో జరుగుతున్న సర్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సోమవారం పర్యవేక్షించారు. ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర ప్రక్రియపై స్థానిక నాయకులు కార్యకర్తలు దృష్టి సారించాలని ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోపాల్, పోశెట్టి గౌడ్, సుధాకర్, అంజలి, బిఎల్ఎ, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



# ఫామ్‌పాండ్లు, సోక్‌పిట్ల గుర్తింపు వేగవంతం చేయాలి

- ఉపాధి హామీ పనుల పురోగతిపై డిప్యూటీ సీఈఓ సమీక్ష
- ఫామ్‌పాండ్ల లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశం
- ఐదు ఎకరాల లోపు రైతుల గుర్తింపునకు ఆదేశం

**తెలంగాణ చౌరస్తా, వైరా:**

ఏన్కూర్ మండల రైతు వేదికలో ఫామ్‌పాండ్లు, వ్యక్తిగత సోక్‌పిట్ల గుర్తింపు ప్రక్రియపై డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల వారీగా ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన అర్హ రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి ప్రతిపాదనలు సకాలంలో సిద్ధం చేయడంతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ భాగ్యశ్రీ, ఏవో నరసింహారావు, ఎంపీఓ జి.వి.ఎస్. నారాయణ, ఏపీఓ సూరయ్య, ఏఈఓలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:**




చిన్నారులపై జరుగుతున్న లైగింక దాడులకు అడ్డుకట్ట వేసేందుకై పోలీస్ షీటీం ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(ఆడి బడి)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్చార్జ్ హెచ్ఎం విమలాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాస్ గౌడ్, స్వాతి,కుమారస్వామిలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లల రక్షణ చట్టం 2012 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చట్టాలు ఉంటాయన్నారు. పిల్లల భవిష్యత్తుకు రక్షణ కల్పించే ఈ చట్టం గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. లైంగిక నేరం జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. చిన్న వయసులో వివాహాలు చేస్తే జరిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమలాదేవి,దర్గా హుస్సేన్,రేణుక,రోజా, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధిరలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారానికి శ్రీకారం
- ప్రభుత్వ పాఠశాలల్లో పోషకాహార కార్యక్రమానికి కొత్త ఊపు
- మిల్క్ యూనిట్‌తో పాటు కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం
- అల్పాహార తయారీ ఏర్పాట్లను పరిశీలించిన భట్టి విక్రమార్క



**తెలంగాణ చౌరస్తా,మధిర :**

మధిరలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. నృసింహ మహాయాగంలో పాల్గొన్న అనంతరం కిచెన్‌ను ప్రారంభించిన ఆయన, అల్పాహార తయారీ యంత్రాలు, మిల్క్ యూనిట్ ,కూరగాయల శుద్ధి విభాగాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, స్వయంగా వడ్డించారు. ఇడ్లీ, పొంగల్, ఉప్మా, పూరీ, రాగి ఇడ్లీ తదితర వంటకాలను రుచి చూశారు. తర్వాత వివిధ పాఠశాలలకు అల్పాహారం సరఫరా చేసే ప్రత్యేక వాహనాలను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆలపించిన తెలంగాణ రాష్ట్ర గీతాన్ని భట్టి ప్రత్యేకంగా అభినందించారు.



# దివంగత అంబటి మల్లేష్ వర్ధంతి

- చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన
- ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్ పల్లి తెలంగాణ చౌరస్తా:**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటకి చెందిన సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాసరావు తండ్రి దివంగత అంబటి మల్లేష్ మొదటి వర్ధంతి వేడుకలు అంబటి శ్రీనివాస్ నివాసంలో సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పాల్గొని మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, రామారాం శ్రీశైలం గౌడ్, సతీష్ గౌడ్, ఎండి గౌసుద్దీన్, నాయకులు సతీష్ అరోరా, పంచశీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మధిరలో విత్తనమేళా ప్రారంభం

- తక్కువ నీటితో సాగయ్యే పంటల సాగుపై రైతులకు కలెక్టర్ దివాకర్ సూచన

**తెలంగాణ చౌరస్తా, మధిర:**

మధిర రైతు వేదికలో ఏర్పాటు చేసిన మూడు రోజుల విత్తనమేళాను ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ సోమవారం ప్రారంభించారు. ఎల్‌నీనో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే పెసర, మినుము, కంది, బొబ్బర్లు, నువ్వులు, జొన్నలు, కూరగాయల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం రైతు వేదికల్లో అందుబాటులో ఉంచిందని, జూలై 27 నుంచి 29 వరకు జరిగే విత్తనమేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, ఏడీఏ వాణిశ్రీ, ఏఆర్ఎస్ శాస్త్రవేత్త నాగ స్వాతి, ఏవో సాయి దీక్షిత్, ఏఈవోలు, ప్రజాప్రతినిధులు, రైతులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.







# జర్నలిస్టుల సమస్యలపై ఢిల్లీలో టీడబ్ల్యూజేఎఫ్ హోరు

- జంతర్ మంతర్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల ఉధృత నిరసన
- రైల్వే రాయితీ, పెన్షన్, రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్
- ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు వినతిపత్రాల సమర్పణ

**ఎల్ బినగర్,తెలంగాణ చౌరస్తా:**

సుదీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు తరలివచ్చి తమనిరసన తెలిపారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నాయకులు,ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డియుజె) అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో మీడియా రంగానికి పెను సవాళ్లు ఎదురవుతున్నాయని.. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని కోరారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు తమ వేదిక ద్వారా కేంద్ర ప్రభుత్వం ముందుకు పలు కీలక డిమాండ్లను సమర్పించారు.రద్దు చేసిన రైల్వే రాయితీ పాస్‌లను వెంటనే పునరుద్ధరించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ స్థాయిలో పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని,దేశవ్యాప్తంగా పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టేలా జర్నలిస్టుల రక్షణ చట్టం తేవాలని..

**నేషనల్ మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని అలాగే**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు పై ఉన్న సుప్రీం కోర్టు తీర్పును పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... కేంద్రం తమ డిమాండ్లను ఆమోదించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.ప్రతి పాత్రికేయుడి సంక్షేమం కోసం తమ ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు తమ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్,సభ్యురాలు మాన్విక మిశ్రా,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్,రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్,కుడుతాడి బాపురావు ,పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్,కే. రమాదేవి,జగదీశ్వర్, పద్మనాభరావు,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి నంబి పర్వతాలుతో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల జర్నలిస్టు నాయకులు పాల్గొని తమ మద్దతు తెలిపారు

# తుమ్మలకు పువ్వాడ సూటి సవాల్

- మట్టి, ఇసుక మాఫియాలకు తుమ్మలే అండ
- మాజీ మంత్రి పువ్వాడ తీవ్ర ఆరోపణలు
- రఘునాథపాలెంలో అక్రమ తవ్వకాలపై మంత్రి తుమ్మలను నిలదీసిన మాజీ మంత్రి
- గతంలో ఆరోపణలు చేసిన వారే ఇప్పుడు అరాచకాలు చేస్తున్నారు
- ఆరు అడుగుల కటౌట్‌లా నిటారుగా ఉన్నా
- పోరాటం కొనసాగిస్తా అంటూ పువ్వాడ వ్యాఖ్యలు



**తెలంగాణ చౌరస్తా, ఖమ్మం :**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. రఘునాథపాలెం మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు, ఇసుక-మట్టి మాఫియా కార్యకలాపాలకు మంత్రి తుమ్మల అండగా ఉన్నారని విమర్శించారు. గతంలో తనపై నిరాధార ఆరోపణలు చేసిన వారే ఇప్పుడు అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. తన ఆరోగ్యంపై ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేసినప్పటికీ తాను ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించిన ఆయన, తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ప్రజలతో కలిసి ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు.



# నీళ్ల కోసం రైతన్న రణం

- రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ సర్కార్
- అప్రకటిత కరెంటు కోతలతో ఇబ్బందులు
- వేధిస్తున్న లోవోల్టేజి సమస్యలు.. కాలిపోతున్న వ్యవసాయ మోటర్లు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి.. రాజీవ్ రహదారిపై బైఠాయింపు
- కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా :**

సాగునీటి కోసం పెద్దపల్లి నియోజకవర్గ రైతులు రోడ్డెక్కారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంపులను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రణం సాగించారు. ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు భారీ ధర్నా నిర్వహించారు. సుమారు వందలాది మంది తరలివచ్చి.. జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అరగంటకు పైగా జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. కాంగ్రెస్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాల పై నినాదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి రైతులకు సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక కొట్టుమిట్టాడుతున్న రైతులను ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేటు దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలే వర్షాలు లేక అంతంత మాత్రంగా పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం అప్రకటిత కరెంటు కోతలు విధిస్తుండడంతో రైతులకు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు 24 గంటల నిరంతరం వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు పట్టుమని 12 గంటలు కూడా త్రీఫేజ్ కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. పొలాలు దున్నే సమయంలో రైతులకు కరెంటు ఎంతో అవసరమని, ఈ సమయంలో 24 గంటల కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతల వల్ల వ్యవసాయ మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేశామని, ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రైతును రాజు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ హర్షకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంగళ తిరుపతిరెడ్డి, నూనేటి సంపత్ కుమార్, తానిపర్తి మోహన్ రావు, జూపల్లి సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం, బైరెడ్డి రాంరెడ్డి, రాజమల్లు, సలేంద్ర రాములు, కొయ్యడ సతీష్ గౌడ్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, వెన్నం రవీందర్, పడాల సతీష్ గౌడ్, ముత్యాల రాజయ్య, స్వామి విక్రమ్ గౌడ్, గణపతి, బాబురావు, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మ్యాడగోని శ్రీకాంత్, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్నేహ బంధం... మానవత్వం

- తోటి కానిస్టేబుల్ కుటుంబానికి ₹1.49 లక్షల సాయం
- తోటి మిత్రుడికి తోడుగా: '2007 బ్యాచ్' పోలీసుల ఉదారత!
- ఆపదలో ఆదుకున్న స్నేహం
- దివంగత కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల బాసట

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ చౌరస్తా :**

విధి నిర్వహణలోనే కాకుండా తోటి ఉద్యోగి కష్టంలోనూ తామున్నామంటూ 2007 విడత (బ్యాచ్) ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు. టేకులపల్లి మండలం, కుంటల గ్రామానికి చెందిన తొలం నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా ఏఆర్ కానిస్టేబుల్‌గా సేవలందిస్తూ, నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్య సమస్యలతో అకస్మాత్తుగా కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయన సహచరులు, 2007 విడతకు చెందిన తోటి కానిస్టేబుళ్లు వెంటనే స్పందించారు. నాగేశ్వరరావు కుటుంబానికి బాసటగా నిలవాలనే సంకల్పంతో తమ విడత సభ్యులందరి నుండి విరాళాలు సేకరించి, ₹1,49,000/ (లక్షా నలభై తొమ్మిది వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ... "నాగేశ్వరరావు కర్తవ్య నిష్ఠ కలిగిన పోలీసు అధికారి మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తి. ఆయన అకాల మరణం మా అందరికీ తీరని లోటు. ఎంత డబ్బు ఇచ్చినప్పటికీ ఆయన లోటును పూర్చలేము, కానీ వారి కుటుంబానికి మేమున్నామనే ధైర్యాన్ని ఇవ్వడానికే ఈ చిన్న సహాయం చేశాం" అని భావోద్వేగంతో తెలిపారు. ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన 2007 విడత మిత్రుల మానవతా దృక్పథాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్థానికులు విశేషంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో 2007 విడత మిత్రులు ఎం. చంద్రశేఖర్, శామ్, లక్ష్మణ్ స్వామి, వెంకటేశ్వర్లు, రామారావు, రమేష్, గోపాల్, శేఖర్ లతో పాటు సూర్యాపేట జిల్లా నుండి ప్రత్యేకంగా వచ్చిన కే. నాగరాజు, టీ. మధు మోహన్ ఇతర తోటి సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

- జాతీయ ఓబీసీ 11వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ
- ఆగస్టు నెలలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయాలి
- బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష

**పెద్దపల్లి,తెలంగాణ చౌరస్తా :**

బీసీలు రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం సాధించాలంటే పల్లె నుంచి ఢిల్లీ వరకు ఐక్యంగా ఉద్యమించడమే మార్గమని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష అన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు నెలలో కర్ణాటక రాష్ట్రంలో బెంగళూరులోని జ్ఞానజ్యోతి ఆడిటోరియంలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ కరపత్రాన్ని జిల్లా కేంద్రంలోని స్థానిక జెండా చౌరస్తాలో బీసీ నాయకులతో కలిసి ఉష ఆవిష్కరించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ.. బీపీ మండల్ డే సందర్భంగా బెంగళూరులో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా జరిగే జనగణలో బీసీ కులగణన చేపట్టాలని, అలాగే మహిళా రిజర్వేషన్లు చేస్తున్న తరుణంలో బీసీ మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఆధిపత్య కులాల చేతుల్లోనే రాజకీయ, ఆర్థిక శక్తి కేంద్రీకృతమైందన్నారు. బీసీలను రెండో శ్రేణి పౌరులుగా చూస్తున్న పరిస్థితులు మారాలంటే పోరాటం చేయాల్సిందేనన్నారు. బీసీల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టి, ఐక్యంగా ముందుకు వస్తేనే రాజకీయాల్లో రాజ్యాధికారం కోసం మార్పు సాధ్యమవుతుందన్నారు. బీసీలంతా ఒకటైతే భ్రష్టు పట్టిన రాజకీయాలను మార్చొచ్చన్నారు. బీసీల ఐక్యవేదిక క్రియాశీలకంగా పని చేయాలంటే ఇలాంటి సభలు జరపాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, బీసీ జేఏసీ మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, రాష్ట్ర కార్యదర్శి కన్నా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ రమేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్, అధికార ప్రతినిధి కంకటి శ్రీనివాస్, యువజన జిల్లా అధ్యక్షులు శ్రీధర్, మీడియా ఇంచార్జ్ అబ్దుల్ మాలిక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో

# ఘనంగా విత్తన మేళా

**నూతనకల్, తెలంగాణ చౌరస్తా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతనకల్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) కార్యాలయంలో సోమవారం విత్తన మేళా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, పీఎసీఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంఆర్ఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సైద నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) సాయి, పావని, సంధ్య, గ్రామ వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజయ్య, సురేష్‌తో పాటు మండలంలోని పలువురు రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, పీఎసీఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరైన సమయంలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న పథకాలు, సౌకర్యాలను ప్రతి రైతు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.మండల వ్యవసాయ అధికారి సేద నాయక్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యత, పంటలకు అనుగుణంగా సరైన విత్తనాల ఎంపిక, విత్తనాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు.ఈ విత్తన మేళాలో రైతులు ఆసక్తిగా పాల్గొని వివిధ రకాల నాణ్యమైన విత్తనాల వివరాలు తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ శాఖ అధికారులను పలు సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- రూ.5 కోట్ల 7 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:**



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు,గుడిబండ తండ,వెలకట్ట,పెద్దమంగ్యతండా,వెంకటాపురం,అమర్‌సింగ్ తండా,దుబ్బ తండ,చీకటియపాలెం,ఫతేపురం, పోలేపల్లి,ఎస్వికె తండా,గుర్తురు,ఖానాపురం,హచ్చు తండా,కొమ్మనపల్లి తండా గ్రామాలలో సుమారు రూ.5 కోట్ల 7 లక్షల నిధులతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, స్వయం సహాయక సంఘ భవన నిర్మాణం పనులకు సోమవారం ఆయా శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయన్నారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాలు ప్రజా ప్రభుత్వంలో అందుతున్నట్లు తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని తెలిపారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులు సైతం అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూణం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి,పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ హమ్యా నాయక్,డాక్టర్ పి. సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి,చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,మేకల కుమార్, వెంకన్న యాదవ్,చెవిటి సదాకర్,మహబూబ్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,విక్రమ్ రెడ్డి,పింగిలి ఉష,రవి నాయక్, మిత్తింటి హరీష్, వెంకటాచారి,బిక్షం గౌడ్, దేవేందర్ రాజు,ప్రవీణ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు శ్రీనివాసరావు ,రమేష్,సాయి కిరణ్, నరేష్, సర్పంచ్ లు బంగారు రమేష్, అభిరామ్, బందు శ్రీనివాస్, జాటోత్ రాంలాల్,విజయ రవి, గంగా నరేష్,విజయ లింబ, కృష్ణమూర్తి,మాధవరెడ్డి,పి.కళావతి,బానోత్ సాగర్, కవిత బాలకృష్ణ,ఎండి.మహిపాషా, బానోత్ బిక్షపతి, బానోత్ శ్రీను నాయక్,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు బక్కి బాబు గౌడ్ తదితరులు.

*- ఎల్ బినగర్, తెలంగాణ చౌరస్తా*




# అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం

- **జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవిందరాజ్**

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో సోమవారం భారత మాజీ రాష్ట్రపతి,"మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" డా.ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి డా.గోవింద్ రాజ్ హాజరై కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం గారు కోట్లాది విద్యార్థులకు స్ఫూర్తి.ఆయన 'కలలు కనండి,వాటిని సాధించండి' అనే సందేశం ప్రతి విద్యార్థి ఆచరించాలి" అని అన్నారు.భారతదేశపు 11వ రాష్ట్రపతి,గొప్ప శాస్త్రవేత్త మరియు పేరొందిన "మిస్సైల్ మ్యాన్".ఆయన పూర్తి పేరు అవల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం.తమిళనాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదురించి దేశానికి అత్యున్నత సేవలందించారు.ఆయన శాస్త్రవేత్తగా పలు సేవలు చేయడం జరిగింది డి.ఆర్.డి.ఓ మరియు ఇస్రో సంస్థలలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (SLVIII) రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించారు.అగ్ని, పృథ్వీ వంటి క్షిపణుల విజయవంతమైన రూపకల్పనతో ఆయనను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని పిలిచారు.1998 పోఖ్రాన్2 అణు పరీక్షలలో ముఖ్యమైన శాస్త్రవేత్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి అకాడమీ మౌంటరింగ్ ఆఫీసర్ విద్యా సాగర్ సీఎంఓ రాజేంద్ర కుమార్ జిల్లా సైన్స్ అధికారులకు భాను ప్రకాష్ మండల విద్యాధికారి బాలాజీ మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి నిజాముద్దీన్ రామ్ రెడ్డి సురేష్ గాయత్రి అనురాధ జిల్లాలోని వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందము భాను ప్రకాష్ నరసింహ నర్సింలు మధుసూదన్ పాల్గొన్నారు.




# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- **టియుసిఐ జిల్లా కార్యదర్శి బోయినపల్లి రాము**

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి హమాలీ ఉన్నారు. వాళ్లు ఎలాంటి చట్టాలు వర్తించడం లేదు.తక్షణమే వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని నుండి వస్తున్నటువంటి సంక్షేమ ఫలాలు వారికి అందించాలని అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన హమాలీలకు 9000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్పల్లి రాము డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రగతిశీల హమాలి & మిల్లు వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ మాట్లాడుతూ హమాలీలకు భద్రతతో కూడిన సమగ్ర చట్టం చేయాలి ఇతర రాష్ట్రాల విఆర్ఓ రిసా మరియు యూపీ నుండి వచ్చిన కార్మికులకు తగిన సామాజిక భద్రత రక్షణ కల్పించాలి ప్రమాదంలో చనిపోయిన శాస్త్ర అంగవైకల్యమునకు గురైన హమాలీలకు 10 లక్షల నష్టపరిహారం సహజ మరణాలు ఐదు లక్షలు ఇవ్వాలి. ఇల్లు లేని ప్రతి హమాలి కార్మికులకు కేటాయించి ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో,జిల్లా నాయకులు చెన్నప్ప,హనుమంతు, శ్రీనివాస్,రఘు,వెంకటేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ విజయరమణకు సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్,తెలంగాణ చౌరస్తా:**

పెద్దపల్లి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావుకి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హోదా కల్పించిన సందర్భంగా శివపల్లి లోని ఎమ్మెల్యే విజయరమణకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి పందిళ్ళ మాజీ ఎంపీటీసీ రావి సదానందం,మాజీ సర్పంచ్ అటికం శంకర్



గౌడ్,మాజీ సర్పంచ్ దేవేందర్ రావు,నాయకులు పోతారావేనా,మహేందర్,మారయ్య,పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అక్రమణ

- **చదును చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**
- **ఐకెపి సెంటర్ కు హద్దులు నిర్ణయించాలి**
- **రాయపేట రైతుల డిమాండ్**

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**


కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రాయపేట ఐ కె పి సెంటర్ సర్వే నంబర్ 273 కొందరు రైతులు అక్రమ పట్టాలు పొంది కాస్తు చేస్తున్నారు.ఇదే అదునుగా చూసి మరి కొందరు రైతులు మిగిలిన



ఐ కె పి మొత్తం భూమిని సోమవారం అక్రమంగా దున్ని విత్తనాలు చల్లారు,అక్రమంగా పట్టా చేసుకున్న ప్రభుత్వ భూమిని మండల రెవెన్యూ అధికారులు పరిశీలించి ఐ కె పి సెంటర్ కి హద్దులు ఏర్పాటు ఏర్పాటు చేయాలని రైతులు కోరుచున్నారు.

# సింగరేణిలో బొగ్గు పుడుతోంది..
# కార్మికుల ప్రాణం పోతోంది

- **కనీస రక్షణ పరికరాలూ కరువే**
- **ఆందోళనలో నల్లబంగారు కూలీలు**
- **చేతులకు రక్షణేది....?**
- **ఎత్తుల్లో పనిచేస్తే పాతాళానికేనా**
- **ఊపిరితిత్తులు గుల్ల.. కళ్లకు ముప్పు**



**భద్రాద్రి కొత్తగూడెంబ్యూరో, తెలంగాణ చౌరస్తా :**

రాష్ట్రానికి వెలుగులు పంచుతూ, సిరుల పంట పండిస్తున్న సింగరేణి గని కార్మికుల జీవితాలు మాత్రం చీకట్లోనే ఉండిపోతున్నాయి. ఉత్పత్తి లక్ష్యాల సాధనపై ఉన్న శ్రద్ధ, కార్మికుల ప్రాణ రక్షణపై యాజమాన్యానికి లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. విధి నిర్వహణలో ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన 'వ్యక్తిగత రక్షణ పరికరాల' కొరత తీవ్రంగా వేధిస్తుండటంతో, కార్మికులు ప్రతిక్షణం మృత్యువుతో చెలగాటం ఆడాల్సి వస్తోంది.

**అడుగుడుగునా ప్రమాదాల ముప్పు!**

గనుల్లోనూ, ఉపరితల విభాగార్థాల్లోనూ ప్రాణాంతక పరిస్థితుల నడుమ పనిచేసే కార్మికులకు పని స్వభావానికి తగ్గట్టు రక్షణ పరికరాలు ఇవ్వడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**చేతులకు రక్షణేది....?:**

బరువైన యంత్రాల వద్ద పనిచేసే వారికి తాకిడి నిరోధక తొడుగులు, పదునైన వస్తువులు వాడే వారికి కోత నిరోధక తొడుగులు, విద్యుత్ పనుల్లో ఉండే వారికి విద్యుత్ నిరోధక తొడుగులు ఇవ్వకుండా సాధారణ తొడుగులతో సరిపెడుతున్నారు.

**ఎత్తుల్లో పనిచేస్తే పాతాళానికేనా?:**

ఆరు అడుగులకు పైగా ఎత్తులో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే వారికి పూర్తి శరీర రక్షణ పటీలు (సేఫ్టీ బెల్టు) కొరతగా ఉండటం యజమానుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ.

**ఊపిరితిత్తులు గుల్ల.. కళ్లకు ముప్పు:**

బొగ్గు ధూళి, కణాల నుండి కాపాడే శ్వాసకోశ ముసుగులు (మాస్కులు), కంటి అద్దాలు సరిపడా ఇవ్వకపోవడంతో వందలాది మంది కార్మికులు నిత్యం రోగాల బారిన పడుతున్నారు.

"ఉత్పత్తి పెంచాలని ఒత్తిడి తెచ్చే అధికారులకు కార్మికులకు రక్షణ పరికరాలు ఇచ్చేందుకు మాత్రం చేతులు రావడం లేదు. రక్షణ లేని పని.. కార్మికుల ప్రాణాలను బలితీసుకోవడమే!"

**కార్మిక సంఘాల తీవ్ర ఆగ్రహం**

**అధికారుల ఉదాసీనత.. ఉడికిపోతున్న కార్మిక లోకం!**

సింగరేణి వ్యాప్తంగా నిత్యం ఏదో ఒక మూల ప్రమాదాలు జరుగుతూ, కార్మికులు అంగవైకల్యం బారిన పడుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు మొద్దునిద్ర వీడకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. రక్షణ పరికరాలు సమకూర్చాలని కార్మిక సంఘాలు ఎన్నిసార్లు విన్నవించినా పట్టింపులేని ధోరణి ప్రదర్శిస్తున్నారు.

**కార్మికుల ఖచ్చితమైన డిమాండ్లు:**

తక్షణమే రక్షణ పరికరాల పంపిణీ: అన్ని గనులు, పని ప్రాంతాల్లో అవసరమైన రక్షణ తొడుగులు, ముసుగులు, అద్దాలు, శరీర పటీలను నాణ్యమైన వాటిని వెంటనే అందుబాటులో ఉంచాలి.విద్యుత్ సాధనాల తనిఖీ: విద్యుత్ విభాగాల్లో పనిచేసే సిబ్బందికి పూర్తి స్థాయి రక్షణ కలిగిన సాధనాలను పంపిణీ చేయాలి.క్షేత్రస్థాయి పరిశీలన ప్రతి షిఫ్టులోనూ కార్మికుల రక్షణ పరికరాల లభ్యతపై భద్రతాధికారులు నేరుగా తనిఖీలు చేపట్టాలి.బొగ్గు తవ్వకాల్లో చూపే వేగం కార్మికుల ప్రాణ రక్షణలో చూపకపోతే ఊరుకునేది లేదని, ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే సింగరేణి వ్యాప్తంగా పనులు బంద్ చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇకనైనా యాజమాన్యం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# పథకం ప్రకారం హత్య చేసిన నిందితుల అరెస్ట్

- **జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**



మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాదవరావు పల్లి గ్రామానికి చెందిన గొయికల శాంతమ్మ (45) అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూలై 15 న మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు.దర్యాప్తులో భాగంగా మృతురాలి వద్ద ఉన్న బంగారు నగలను దోచుకోవాలనే ఉద్దేశంతో జోగు రాజు (A1), బదుగుల భాస్కర్ (A2) ముందుగానే పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ క్రమంలో 12.07.2026న శాంతమ్మను ఫోన్ ద్వారా మద్దూర్‌కు రప్పించి,మోటార్ సైకిల్‌పై జాజాపూర్ చెరువు సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి,మద్యం సేవించిన అనంతరం ఆమెతో శారీరకంగా కలిసి,చున్నీతో గొంతు బిగించి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది.హత్య అనంతరం మృతురాలి వద్ద ఉన్న బంగారు,వెండి ఆభరణాలు, సెల్‌ఫోన్, పర్సు,ఆధార్ కార్డును తీసుకుని ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతో వాటిని బోరు కేసింగ్‌లో పడవేశారు.అనంతరం బంగారు నగలను నారాయణపేటలో విక్రయించి వచ్చిన నగదును ఇద్దరూ పంచుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు.నిందితుల వద్ద నుంచి ఒక తులం బంగారు ఆభరణాలు (కమ్మలు,మ్యాట్నీలు,పుస్తెల గుండ్లు),50 తులాల వెండి ఆభరణాలు (కడియాలు,పట్టీలు), రూ.50,000 నగదు,నేరానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అలాగే దొంగిలించిన బంగారు నగలను కొనుగోలు చేసిన జాజాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ (A3)ను కూడా అరెస్ట్ చేసి,ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ కేసును డీఎస్పీ ఎన్. లింగయ్య పర్యవేక్షణలో అత్యంత సమర్థవంతంగా ఛేదించిన కోస్గి సీఐ సైదులు,మద్దూర్ ఎస్ఐ బి.శ్రీనివాసులు,ఏఎస్ఐ బాలయ్య,హెడ్ కానిస్టేబుళ్లు పెంటయ్య, గోపాల్, బి.రాజు, పోలీసు కానిస్టేబుళ్లు పుల్చా నాయక్, నాగమల్లయ్య, పరందాములు, సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నేరాలను అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని


# నాపై తప్పుడు ఆరోపణలు

- **ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం కేసు నమోదు వేస్తా**
- **కుట్రతో దేవేందర్ నగర్ లో అఖిలపక్షం సమావేశం**
- **కాంగ్రెస్ పార్టీ యువనేత జెన్నరాజు**

**బోడుప్పల్ తెలంగాణ చౌరస్తా :**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ లోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెన్న రాజు, సోమవారం రోజున పత్రిక సమావేశంలో మాట్లాడుతూ...కొంతమంది రాజకీయ నాయకులు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గత నెల కింద గొడవ జరిగిందని దానికి నాకు సంబంధం ఉందని నోటికొచ్చినట్లు, మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారు. నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసుల పై ఒత్తిడి చేసి కుట్రతో నాపై కేసు నమోదు చేయించినారు. ఆదివారం రోజున దేవేందర్ నగర్ కాలనీలో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ పార్టీల నాయకులను పిలిపించి, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం, కేసు నమోదు వేస్తా అని అన్నారు. నేను మా తమ్ముడు గొడవలో లేను అని గత నెల క్రిందనే పత్రిక సమావేశంలో తెలపడం జరిగింది. అయినా కొంతమంది బోడుప్పల్ రాజకీయ నాయకులు కుట్రతో, నా ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గొడవ జరగడానికి కారణం ఒక 65 సంవత్సరాలు వృద్ధుడు యాకయ్య, గృహప్రవేశం ఇంటి యజమానితో గొడవ ఎందుకు వచ్చిందో ఒక్క రాజకీయ నాయకుడు ఇప్పటివరకు నిజాయితీగా చెప్పలేదు. ఆ వృద్ధుడిపై దాడి జరిగిన సంఘటన కొంతమంది మహిళలు మీడియా ద్వారా కూడా ప్రకటించినారు. ఆ వృద్ధుడు గృహ ప్రవేశం ఇంటి యజమానిని తిట్టిన సిసి ఫొటోస్ ఎందుకు బయటకు పెట్టడం లేదు. వృద్ధుడిపై దాడి జరిగిన సిసి ఫొటోస్ వీడియోలు, ఎందుకు బయట పెట్టకుండా బెల్ట్ షాప్ యజమాని విష్ణు గౌడ్, రాజకీయం చేస్తూ, తప్పుడు ఆరోపణలు సృష్టించి, నిజం బయటపడితే బెల్ట్ షాప్ పై కేసు నమోదు అవుతుంది. దేవేందర్ నగర్ లో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి ఇక్కడికి వచ్చిన రాజకీయ నాయకులు గతంలో దాడులు చేయలేదా, వాటి యొక్క వివరాలు నా దగ్గర ఉన్నాయి, కబ్జాలు చేసి అమ్ముకున్న పత్రాలు కూడా ఉన్నాయి, ఇక్కడికి వచ్చి పేద ప్రజల ముందు ఏమి ఎరగనట్టు నిజాయితీగా ఉన్నట్టు, వారిపై ఎలాంటి కేసులు లేనట్లు, నోటికొచ్చినట్లు మాట్లాడుతే... బెదిరిస్తే భయపడే ప్రసక్తేలేదని , త్వరలో మీ బండారమంతా మీ అవినీతి అంతా బయట పెట్టి తేల్చుకుంటా, అని అన్నారు. అఖిలపక్షం సమావేశంలో దేవేందర్ నగర్ కాలనీ లోని నివసించే ప్రజలు లేరు. ఒక పదిమంది, తప్ప , బోడుప్పల్ లోని మిగతా కాలనీ వాళ్ళంతా రావడం జరిగింది. ఇక్కడ గల్లీకో బెల్ట్ షాపు ఉన్న సంగతి ప్రతి రాజకీయ నాయకునికి తెలుసు గొడవ ఎందుకు వచ్చింది...? ఆ సమస్య ఎత్తడం లేదు. విష్ణు గౌడ్, రిపోర్టర్ కాదు ఒక బెల్ట్ షాపు నడుపుకునే యజమాని, ఆ విషయం ప్రతి రాజకీయ నాయకునికి తెలిసిన అయినా, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకంటే ఇక్కడ కొంతమందికి గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తో కొనుక్కున్న వారు. వారి యొక్క స్థలాలను, బోడుప్పల్ కు సంబంధించిన కొంతమంది రాజకీయ నాయకులు వాటిని తప్పుడు సంతకాలతో నోటరీ ద్వారా మళ్లీ అమ్ముకొని సొమ్ము చేస్తూంటారు. గతంలో కొనుక్కున్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ యజమానులు, నా దగ్గరికి వచ్చి ఇండ్లు కట్టియమని అడుగుతే వారి యొక్క స్థలంలో ఇండ్లు నిర్మించడం జరిగింది. బోడుప్పల్ రాజకీయ నాయకులు వాళ్లు చేసిన నోటరీ కొనుక్కున్నవారు. స్థలం దగ్గరికి రానివ్వకుండా వెళ్లగొట్టడంతో, ఈ బోడుప్పల్ రాజకీయ నాయకులు కొంతమంది, నాపై కక్షకట్టి నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ ఆరోపణలు చేస్తున్నారు.



# గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అవినీతిపై విచారణ జరపాలి

- **ఎన్ఎస్‌యూఐ,ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**

నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మరికల్ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగమణిమాల పై ఎన్ఎస్‌యూఐ మరియు ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా విద్యార్థి సంఘాల కమిటీల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు అన్వర్ సదాత్ మరియు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ కరాటే బెల్ట్ పరీక్ష పేరుతో విద్యార్థుల నుంచి సుమారు ₹2,50,000 లకు పైగా అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.ఈ ఆర్థిక అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులైన ప్రిన్సిపాల్ బి.నాగమణిమాలను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.విద్యార్థుల నుంచి బలవంతంగా,అక్రమంగా డబ్బులు వసూలు చేయడం అత్యంత తీవ్రంగా ఖండనీయమని వారు పేర్కొన్నారు.ఈ అంశంపై ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా నిష్పాక్షిక విచారణ జరిపించి,మోసపోయిన విద్యార్థులకు తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



# మంత్రి హోదా పొందిన విజయరమణకు సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్,తెలంగాణ చౌరస్తా:**

పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావు కి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హోదా కల్పించిన సందర్భంగా ఎమ్మెల్యే స్వగ్రామమైన శివపల్లి లో ఎమ్మెల్యే విజయరమణ రావుకు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మిర్జంపేట మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పూలమాల వేసి,పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల రవి,తిప్పని రమేష్,బొడ్డుపెల్లి సాయికిరణ్,మంద ఆయిలు మల్లు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో విత్తన మేళా

- **రైతులు ఆరుతడి పంటలను వేసుకోవాలి**
- **మండల వ్యవసాయ అధికారిని సంధ్య**

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికలో విత్తన మేళా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏవో సంధ్య మాట్లాడుతూ....ప్రస్తుతం ఉన్న ఎల్ నీనో పరిస్థితులలో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని,వరి వేసుకొని పెట్టుబడి పెట్టి నష్టపోకూడదని,అరుతడి పంటల సాగుతో ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు.రైతులు వారు కొనుగోలు



చేసిన పభుత్వం తెలిపిన 7 సన్నవరి విత్తనాలను బిల్ పేపర్ తీసుకోని వెళ్లి డీలర్ దగ్గర ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి ఆలా చేస్తేనే సన్న వడ్ల బోనస్ వర్తిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంధ్య,ఎ.ఈ.ఓ.లు సతీష్,ఈశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సంకీర్తన,స్పందన,రైతులు, పాల్గొనడం పాల్గొన్నారు.

# బాధితునికి ఎల్ఓసి అందజేత

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో నల్లగొని మారయ్య అనారోగ్యం బారిన పడగా బాధితుడి గురించి మాజీ ఎంపీపీ సారన్నకు తెలుపగా ఎమ్మెల్యే విజన్న దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే విజయ రమణారావు చేతుల మీదగా నల్లగోని మారయ్య కు 75 వేల ఎల్ఓసి అందజేశారు.ఎల్ఓసికి కృషిచేసిన ఎంపీపీ సారయ్య గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి మాజీ ఎంపిటిసి రవి సదానందం, పందిళ్ళ మాజీ సర్పంచ్ అటికం శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ దేవేంద్రరావు,కాంగ్రెస్ నాయకులు పోతారావేనా మహేందర్ పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.
- ఎల్‌నినో ప్రభావంపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా:**

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ,సంబంధిత అధికారులతో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్‌నినో ప్రభావంపై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లాలో ఖరీఫ్ సాగు పరిస్థితులు,ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం,ఫార్మ్ పాండ్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ...జిల్లాలో ప్రస్తుతం నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో వరి సాగును ప్రోత్సహించకుండా కందులు, పెసలు,మినుములు,నువ్వులు, పొద్దుతిరుగుడు,ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. పొలాలను బీడుగా ఉంచకుండా అందుబాటులో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా రైతులు ఆదాయం పొందడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా కొనసాగుతాయని తెలిపారు.రాబోయే పది రోజులను ప్రత్యేక కార్యాచరణగా తీసుకొని గ్రామాల వారీగా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని, ప్రతిరోజూ ఎంతమంది రైతులు పంట మార్పిడికి ముందుకొచ్చారో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల మార్పిడి ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని సూచించారు. జిల్లాలో ఒంటరి మహిళా రైతులు,చిన్న,సన్నకారు రైతులకు ఆయిల్‌పామ్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా యంత్రాంగం ద్వారా అదనపు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 2.91 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని ,రైతులు భూములను సాగు చేయకుండా ఖాళీగా ఉంచితే రైతు భరోసా వంటి ప్రభుత్వ ప్రయోజనాలను కోల్పోయే అవకాశం ఉందని పేర్కొంటూ ప్రతి ఎకరా సాగులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూగర్భ జలాల మట్టాలను పెంపొందించేందుకు ఫార్మ్ పాండ్ల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి సంబంధించిన చెల్లింపులను 15 రోజుల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా పెద్ద రైతులు,ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు నిర్మించుకునేలా ప్రత్యేకంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్,సంబంధిత శాఖల అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

- యుఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి

**మంచిర్యాల, తెలంగాణ చౌరస్తా:**

యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి,అనంతరం వడాల రాములు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయని,ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. మంచిర్యాల జిల్లాలో బీసీ బాలికల హాస్టల్,బీసీ బాలుర హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలని, హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,విద్యార్థులకు రావలసిన మెస్ కాస్మోటిక్ ఛార్జీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.రాష్ట్రంలో విద్యా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణకు పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని,విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు,విద్యార్థులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు వర్షిత్ సాయి,ప్రవీణ్,అఖిల్,శివ కేశవ ప్రసాద్,హర్షిత్,అఫ్ నాన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు పలు జిల్లాలకు భారీ వర్షసూచన

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో మంగళ, బుధవారాల్లో ఆయా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి ఎస్. స్టెల్లా తెలిపారు. ఈ మేరకు ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపరితల గాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే సూచనలున్నాయని తెలిపారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే సూచనలున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సోమవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 311 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా కేంద్రంలో అత్యధికంగా 6.7 సెంటీమీటర్ల భారీ వర్షం కురిసింది.



**అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు**

**మెదక్ 6.70 సెంటీమీటర్లు**
**శంకరంపేట(మెదక్) 5.79 సెంటీమీటర్లు**
**పొడిచాన్‌పల్లి(మెదక్) 5.60 సెంటీమీటర్లు**
**చేగుంట(మెదక్) 5.00 సెంటీమీటర్లు**
**జూలూరుపాడు(భద్రాద్రి కొత్తగూడెం) 4.75 సెంటీమీటర్లు**
**గాంధారి(కామారెడ్డి) 4.50 సెంటీమీటర్లు**





# ప్రియదర్శినిలో "శ్రీనివాస మంగాపురం" సినిమా ప్రమోషన్

**ఖమ్మం, తెలంగాణ చౌరస్తా:**



ఖమ్మం రూరల్ మండలం లో గల ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నూతన తెలుగు చిత్రం శ్రీనివాస మంగాపురం మూవీ ప్రమోషన్ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు గట్టమనేని జయకృష్ట,దర్శకుడు అజయ్ భూపతి కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.చిత్ర విశేషాలను పంచుకుంటూ,సినిమా విజయవంతం కావడానికి విద్యార్థుల ఆశీర్వాదాలు ,సహకారం కోరారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు ముఖ్య అతిథులను ఘనంగా ఆహ్వానిస్తూ,యువతకు నాణ్యమైన వినోదంతో పాటు విలువలను అందించే చిత్రాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు.విద్యార్థులు సినీ ప్రముఖులతో ప్రత్యక్షంగా మమేకం కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బత్తుల గోపాల్,అకాడమిక్ డైరెక్టర్ ఆట్లూరి వెంకటరమణ,వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు,కల్చరల్ ఇన్‌చార్జ్ ఆర్.వి ఎన్.ప్రసాద్,బోధనేతర సిబ్బంది, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని అతిథులకు ఘన స్వాగతం పలికారు.విద్యార్థుల ఉత్సాహ భరితమైన స్పందన, కళాశాల యాజమాన్యం చేసిన చక్కటి ఏర్పాట్లతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.సినీ బృందం ప్రియదర్శిని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ యాజమాన్యానికి, అధ్యాపకులకు,విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగి,అందరి ప్రశంసలు అందుకుంది.

# కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్
- హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్ ను తప్పించాలని హైకోర్టు ఆదేశం
- ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు
- తనపై ఉన్న 63 కంటెంప్ట్ కేసులు బడా భూకబ్జాదారులు వేసినవే
- రూ. లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కాపాడం
- కమిషనర్‌గా చెరువులు, పార్కులు రక్షించా
- ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పని చేస్తా

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

తనపై ఉన్న 63 కంటెంప్ట్ కేసులు బడా భూకబ్జాదారులు వేసినవే అని హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. రూ. లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కాపాడామని ఆయన అన్నారు. హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్ను తప్పించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. కమిషనర్‌గా చెరువులు, పార్కులు రక్షించానని రంగనాథ్ పేర్కొన్నారు. రూ.1.50 లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కాపాడామని వెల్లడించారు. చెరువులు, పార్కులు, వేల ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడామని తెలిపారు. బడా బాబులు ఆక్రమించిన వందల ఎకరాలను ధైర్యంగా కాపాడినట్లు చెప్పుకొచ్చారు. ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

శాంతా శ్రీరామ్ అనే స్థిరాస్తి సంస్థ లోతుకుంట భూమి కొట్టేయాలని చూసిందని ఆరోపించారు. సుమారు రూ.10 వేల కోట్ల విలువైన భూమిని కొట్టేయాలని చూసిందని పేర్కొన్నారు. అనుమతి లేకుండా హెరిటేజ్ గుట్టలను బ్లాస్టింగ్ చేస్తున్నారని విమర్శించారు. శాంతా శ్రీరామ్ సంస్థ చెట్లు, గుట్టలను విచ్చలవిడిగా విధ్వంసం చేసిందని వెల్లడించారు. సేవ్ ది రాక్స్ సొసైటీ ఫిర్యాదుతో హైడ్రా రంగంలోకి దిగిందని స్పష్టం చేశారు.

తన పై ఉన్న 63 కంటెంప్ట్ కేసులు బడా భూకబ్జాదారులు వేసినవే అని రంగనాథ్ వెల్లడించారు. బతుకమ్మకుంట చెరువును మింగేయాలని ఒకరు చూశారని, రూ.వేల కోట్ల విలువైన లోతుకుంట భూమిని కొట్టేయాలని మరొకరు చూశారని ఆయన స్పష్టం చేశారు. సామాన్యుల ప్లాట్లు కొట్టేసి బడా కాంప్లెక్సులు కట్టాలని సంధ్యా శ్రీధర్‌రావు చూస్తున్నారని ఆరోపించారు.సింగరేణి కార్మికుల ప్లాట్లను కొట్టేయాలని నల్ల మల్లారెడ్డి చూశారని రంగనాథ్ ఆరోపించారు. విలువైన సామాన్యుల ప్లాట్లు, ప్రభుత్వ భూములను ముఖీం ఆక్రమించారని మండిపడ్డారు. అక్రమార్కులందరికీ హైడ్రా కమిషనర్‌గా అడ్డు పడడటమే నేను చేసిన తప్పిదమని తన ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులు వేసిన కేసులే తన మీద ఉన్న 63 కోర్టు ధిక్కార కేసులు ఉన్నాయని రంగనాథ్ స్పష్టం చేశారు. అన్నింటినీ చట్టపరంగానే ఎదుర్కొంటానని ధీమా వ్యక్తం చేశారు. తనకు న్యాయస్థానాలు, చట్టాలపై పూర్తి నమ్మకం, గౌరవం ఉందిని అన్నారు. గత, ప్రస్తుత, భవిష్యత్ ప్రభుత్వాలు ఏ బాధ్యతలు ఇచ్చినా పని చేస్తానని వెల్లడించారు. ఏ బాధ్యత అప్పగించినా 100 శాతం ఫలితాలు ఇవ్వటమే తన లక్ష్యమని రంగనాథ్ వెల్లడించారు. భవిష్యత్‌లోనూ ఇదే నిబద్ధతతో పని చేస్తానని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.






# డా.ఒంటేరు రవీందర్ అకాల మరణం బాధాకరం

- వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు
- కుటుంబానికి న్యాయం చేయాలి
- ఈ మేరకు వీసీ కి వినతి,ప్రభుత్వం స్పందించాలని డిమాండ్
- కె.యూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం

**కె.యూ క్యాంపస్, తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో దశాబ్దాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు ఉద్యోగ భద్రత లేక,తీవ్ర మానసిక ఒత్తిడి మధ్య విధులు నిర్వహిస్తున్నారని కాకతీయ విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ...ప్రభుత్వాలు,ఉన్నత విద్యా శాఖ,విశ్వవిద్యాలయాల నిర్లక్ష్యం వల్ల వేలాది మంది అధ్యాపకుల జీవితాలు అభద్రతలో కొనసాగుతున్నాయని,ఈ క్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య,వ్యాపార నిర్వహణ విభాగంలో 20 సంవత్సరాలకు పైగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందించిన, ఉన్నత విద్యార్హతలు కలిగిన డా. ఒంటేరు రవీందర్ అకాల మరణం అధ్యాపక లోకాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు.

**ఒంటేరు రవీందర్ కుటుంబ పరిస్థితి**

డా.రవీందర్ మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక,మానసిక సంక్షోభంలో ఉంది.ఆయనకు 5వ తరగతి చదువుతున్న కుమారుడు,9వ తరగతి చదువుతున్న కుమార్తె ఉన్నారు.కుటుంబానికి ప్రధాన ఆధారాన్ని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.డా. రవీందర్ భార్య కూడా అదే విభాగంలో పార్ట్‌టైమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఆమెకు ఇప్పటికే బోధనా అనుభవం ఉండటం వల్ల ఆమెను శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమించడం పరిపాలనాపరంగా కూడా సులభమైన,న్యాయబద్ధమైన నిర్ణయమని అధ్యాపకులు తెలిపారు.

**మానవతా ప్రాతిపదికన నియామకం**

డా.ఒంటేరు రవీందర్ భార్యను,ప్రస్తుతం పనిచేస్తున్న అదే విభాగంలో శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వెంటనే నియమించాలని,వారి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి,ఇద్దరు చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రత్యేక సహాయం ప్రకటించాలన్నారు.

**కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్**

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో 20 సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**వీసీకి వినతి...అధ్యాపకుల విజ్ఞప్తి**

డా.రవీందర్ భార్యకు శాశ్వత ఉద్యోగం కల్పించడం,ఆయన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించడం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని,ఇకనైనా ప్రభుత్వం మేల్కొని కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ఈ మేరకు వీసీ వినతి పత్రం అందజేస్తూ,ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.







# శ్రీ చైతన్యలో ఘనంగా బోనాల సంబరాలు

- ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం

**హైదరాబాద్, తెలంగాణ చౌరస్తా:**

హైదరాబాద్ రవీంద్రభారతిలో జూలై నెలలో నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ,సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ బోనాల సంబరాలు-2026 కార్యక్రమంలో స్థానిక ఎన్టిపిసి టౌన్షిప్‌లోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శనలో విశేష ప్రతిభ కనబరిచి మెమెంటోలు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా నేడు పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ చేతుల మీదుగా తెలంగాణ బోనాల సంబరాలు-2026లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఇంత మంచి ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ విజయానికి కృషి చేసిన డాన్స్ మాస్టర్ కొలిపాక దేవేందర్ ని,కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులను అభినందించారు.భవిష్యత్తులోనూ ఇలాంటి రాష్ట్ర,జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని మరింత గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ దేవేందర్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్,డీన్ రమేష్,ప్రైమరీ ఇన్‌చార్జి శైలజ, ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.